ప్రభుత్వ పథకాలను పక్కాగా అమలు చేయాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, జనవరి 15: రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ పథకాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో వాటికి సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటి పనులను పూర్తి చేయాలన్నారు. రైతు భరోసాకు సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉన్న వారి వివరాలను భూ భారతి పోర్టల్ నుంచి తీసుకొని ఏఓలకు ఇవ్వాలని, వారు ఈ నెల 16 నుంచి 20 వరకు సర్వే నంబర్ వారీగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను నమోదు చేయాల్సి ఉందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023-24 సంవత్సరంలో ఉపాధిహామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా ప్రభుత్వం నుంచి గ్రామాలకు వస్తుందని దీనిపై అభ్యంతరాలు పది రోజుల్లో తెలుపాలన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తులన్నింటినీ గ్రామ సభల్లో చదివి ఆమోదించి తీసుకుంటే ఈ నెల 26న కనీసం 10 శాతం కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇండ్ల సర్వేలో అర్హత పొందిన జాబితాను సూపర్ చెక్ చేసి, ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహిస్తే ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో జాబితా సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, డీఏఓ శ్రవణ్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఎస్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో కలెక్టర్ పాల్గొని పథకాలకు లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. ఆర్డీఓ శ్రీదేవి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, నాయబ్ తాసీల్దార్ మహ్మద్ ఫరీదొద్దీన్, ఎంపీడీఓ మంజుల పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అభ్యున్నతి పథకం అమలు : కలెక్టర్ త్రిపాఠి

నల్లగొండ, జవవరి 15 : చేనేత కార్మికులకు అభ్యున్నతి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి రూ.168కోట్లు కేటాయించినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నేతన్న పొదుపు పథకం కింద రెండు సంవత్సరాల కాల వ్యవధిలో చేనేత అనుబంధ కార్మికులకు వారి వేతనంలో 8 శాతం(రూ.1200) జమ చేసుకుంటే ప్రభుత్వం 16 శాతం(రూ.2400)జమ చేస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం కింద వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత వృత్తిపై ఆధారపడిన కార్మికులు మృతి చెందితే అతడి కుటుంబానికి టెస్కో ద్వారా రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందుతుందని తెలిపారు. నేతన్న భరోసా పథకం కింద చేనేత కార్మికుడికి సంవత్సరానికి రూ.18వేలు, అనుబంధ కార్మికుడికి రూ.6వేలు వారి ఖాతాల్లో జమచేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అమలు కానున్నట్లు తెలిపారు.

చిన్నారుల చదువు కోసం ఆర్థిక సాయం

చెక్కులు పంపిణీ చేస్తున్న చిట్టిప్రోలు యాదగిరి

నిడమనూరు, జనవరి 15 : నిరుపేదలకు అమ్మా నాన్న ఫౌండేషన్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. మండలంలోని బంకాపురం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల చదువుల కోసం అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ మాట్లాడుతూ 129 మంది పేద విద్యార్థుల చదువు కోసం, నిరుపేదలకు వైద్యం, పలు సేవా కార్యక్రమాలకు ఇప్పటి వరకు రూ.8.68 లక్షలు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, వీరమల్ల శ్రీనివాస్, పాంపాటి యాదగిరి, కుక్కడపు రమేశ్, చిరుమామిళ్ల శ్రీనివాస్‌రావు, మురళీధర్‌రావు, గుండం రాజు వెంకటేశ్వరరావు, ఆకారపు నరేశ్, లింగయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్మీడే

వెల్మకన్నెలో వీర జవాన్ వెంకటేశ్వర్లు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువకులు, గ్రామస్తులు

గట్టుప్పల్, జనవరి 15 : మండలంలోని వెల్మకన్నె గ్రామంలో ఆర్మీ డే కార్యక్రమాన్ని బుధవారం స్థానిక యువత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీర జవాన్ బట్టపోతుల వెంకటేశ్వర్లు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ రక్షణకు సైనికులు చేస్తున్న సేవలను కొనియాడారు. దేశం కోసం బట్టపోతుల వెంకటేశ్వర్లు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపల మారయ్య, దెందే బీరప్ప, బీజేపీ మండలాధ్యక్షుడు రావుల ఎల్లప్ప, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేశ్, సీనియర్ జర్నలిస్ట్ బట్టపోతుల ప్రదీప్, గ్రామ యువత పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు

బహుమతులను అందజేస్తున్న కొండూరు సత్యనారాయణ

నల్లగొండ రూరల్, జనవరి15: జిల్లా కేంద్రంలోనిపానగల్ రోడ్డు శ్రీనగర్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం మున్సిపల్ కోఆప్షన్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ బహుమతులు అందించారు. ప్రథమ బహుమతిగా రూ.1016, ద్వితీయ బహుమతిగారూ.6016 అందించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు నారగోని వెంకన్న, సూర శ్రావణ్, చిట్టిపాక సీతారామాంజు, బండా వెంకట్‌రెడ్డి, దుర్గాసాయి, శకినాల అజయ్ కుమార్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

నల్లగొండ సిటీ, జనవరి 15: కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కారింగు జానయ్య మాతృమూర్తి కారింగు సుశీల అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి సుశీల మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్య, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, పాలడుగు నాగార్జున, రావుల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, CHINTOJU SHESHIREKHA (Old Name), Resident of H.No. 18-212/2, Near Aurora School, Shanthi Nagar, Nandhipahad Road, have Changed My Name to CHINTHOJU SHASHI REKHA (New Name).
NT-327455

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	యాదాద్రి : 9182777638

ఘనంగా సంక్రాంతి సంబురాలు

● ఇండ్ల ముంగిట ముగ్గులు, గొబ్బెమ్మలు
● పల్లెల్లో ముగ్గుల, క్రీడా పోటీలు
● పతంగులతో చిన్నా, పెద్దా సందడి

చందంపేట : యాపలపాయతండాలో ముగ్గుల పోటీలు

రామగిరి, జనవరి 15: సంక్రాంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా పంతంగుతు ఎగుర వేశారు.

మహిళలకు ముగ్గుల పోటీలు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సంక్రాంతి సందర్భంగా మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న బహుమతులు అందించారు. ఐలయ్య, శ్రీను, మల్లయ్య, అరుణాజ్యోతి, అం డాలు, పూలమ్మ, పద్మ, జ్యోతి పాల్గొన్నారు.

మర్రిగూడ : ముగ్గుల పోటీల విజేతకు బహుమతులు అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి

త్రిపురారం : మండలంలోని కంపసాగర్, కంపాలపల్లి గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి, ముడిమళ్ల బుచ్చిరెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ అవిరెండ్ల మట్టయ్య, నాయకులు అనంతరెడ్డి, అల్లంపల్లి జానయ్య, చిమట మట్టయ్య, కొండా భాస్కర్, చల్లికంటి బాలకృష్ణ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని ఖుదాబక్షుపల్లిలో పీఎస్సార్ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి బహుమతులు అందించారు. అనంతరం పందుల పాండుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమంట్‌ను ప్రారంభించారు.

చందంపేట : మండలంలోని యాపలపాయతండాలో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. తుల్జా భవానీ ఆలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హీరాలాల్, ఎస్ఐ బద్యానాయక్, పూజారి కేతావత్ రఘుభగత్, గ్రామస్తులు చిన్ననాయక్, దేవుజనాయక్, కాల్యానాయక్, దావుడానాయక్, భాషానాయక్ పాల్గొన్నారు.

17న ఎమ్మార్పీఎస్ మహాసభ

పెద్దవూర, జనవరి 15: ఎస్సీ వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సభను నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర నాయకుడు ఆడెపు నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

మాల మహానాడు సోషల్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా బాలసైదులు

కట్టంగూర్, జనవరి 15 : మాల మహానాడు సోషల్ మీడియా కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కట్టంగూర్‌కు చెందిన గోగు బాలసైదులు నియమితులయ్యారు. సంఘం జాతీయ అధ్యక్షుడు గండమల్ల చెన్నయ్య గురువారం బాలసైదులుకు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల రివ్యూ సమావేశం

నార్కట్‌పల్లి, జనవరి 15 : చెర్వుగట్టులోని పార్వతీ జడల రామలింగేశ్వ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 2 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు గానూ గుట్టపై చేపట్టనున్న ఏర్పాట్లపై గురువారం రివ్యూ సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నవీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత

తిరుమలగిరి(సాగర్), జనవరి 15: మండలంలోని నెల్లికల్ గ్రామంలోని క్రీడాకారులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అందించిన క్రికెట్ కిట్‌ను బుధవారం మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో చామల మధుసూదన్‌రెడ్డి, వెంకన్నయాదవ్, సైదయ్య, జినుకల యాదయ్య, బద్దిగం రాజశేఖర్‌రెడ్డి, వాడపల్లి బ్రహ్మం, ఉమా మహేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మర్రిగూడ(నాంపల్లి),జనవరి 15 : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన దుబ్బ సరిత మంగళవారం మృతి చెందారు. రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి సరిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బెక్కం రమేశ్, మాజీ ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య ఉన్నారు.

మేటి చందాపురంలో క్రికెట్ పోటీలు

మర్రిగూడ, జనవరి15 : మండలంలోని మేటిచందాపురంలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో సీఐ నవీన్‌కుమార్ టీమ్ విన్నర్‌గా నిలిచింది. గ్రామానికి చెందిన కుంభం సురేందర్‌రెడ్డి విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెర్కు లింగంగౌడ్, మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేశ్, మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీరవి, నాయకులు ఐతగోని అశోక్ గౌడ్, గణేశ్ గౌడ్, ఏరుకొండ అబ్బయ్య, యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

చెరువులో మునిగి వ్యక్తి మృతి

మిర్యాలగూడ రూరల్, జనవరి15 : తప్పి పోయిన వ్యక్తి చెరువులో శవమై తేలిన ఘటన మండలంలోని ఆలగడపలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ పిల్లి లోకేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాలకు చెందిన బైండ్ల గోవిందు (50) మిర్యాలగూడ మండలం ఆలగడప వద్ద కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి నిర్మాణంలో కూలీగా పని చేస్తున్నాడు. తోటి కూలీలతో కలిసి ఆలగడప శివారు టోల్‌గేట్ వద్ద నివాసం ఉంటున్నాడు. మంగళవారం మద్యం మత్తులో ఉన్న అతను బహిర్భూమికి చెరువు వద్దకు వెళ్లి అందులో పడిపోయి మృతి చెందాడు. బుధవారం చెరువులో అతడి మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అక్కడికి వెళ్లి వెలికితీశారు. తోటి కూలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎమ్మెల్సీ కోటిరెడ్డికి పలువురి శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ కోటిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

తిరుమలగిరి(సాగర్), జనవరి 15: సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం మండలంలోని అశోక్‌నగర్‌లో ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డిని పలువురు బీఆర్ఎస్ నాయకులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకుడు ఆవుల పురుషోత్తంయాదవ్, మాజీ సర్పంచ్ సంధ్యారాముానాయక్, మాజీ కోప్షన్ సభ్యుడు షేక్ మున్నా, నాయకులు అబ్దుల్ హలీం, అంజద్, దోరెపల్లి వెంకటేశ్వర్లు, మనాది పురుశోత్తం యాదవ్, మక్బూల్, జాని, భీమానాయక్, నాగరాజుయాదవ్, శ్రీను ఉన్నారు.

తిరుపతయ్యకు బ్యాడ్మింటన్ క్రీడాకారుల అభినందన

తిరుపతయ్యను అభినందిస్తున్న క్రీడాకారులు

నల్లగొండ రూరల్, జనవరి 15 : పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఈఎన్సీ కార్యాలయ చీఫ్ ఇంజినీర్‌గా పదోన్నతి పొందిన తిరుపతయ్యను నల్లగొండ బ్యాడ్మింటన్ క్రీడాకారులు అభినందించారు. బ్యాండ్మింటన్ క్రీడాకారుడైన తిరుపతయ్యను బుధవారం ఇండోర్ స్టేడియంలో వారు కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంతులు శ్రీనివాస్, మల్లు నాగార్జున్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, జంగయ్య, నరేందర్, మురళి, సంపత్, జానయ్య పాల్గొన్నారు.

క్రీడలతో యువత మధ్య ఐకమత్యం

● మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

విజేతలకు బహుమతులు అందిస్తున్న విజయసింహారెడ్డి

మిర్యాలగూడ రూరల్,జనవరి15 : క్రీడలతో యువత మధ్య ఐకమత్యం నెలకొంటుందని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా బుధవారం మండలంలోని చిల్లాపురం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధానాత్ చిట్టిబాబునాయక్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రవినాయక్, సైదానాయక్, భిక్షం పాల్గొన్నారు.

నెల్లికంటి సత్యంకు మాతృవియోగం

● పలువురి నివాళి

సత్యంను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల, నాయకులు

మునుగోడు, జనవరి15 : సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి నెల్లికంటి పార్వతమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. వారి స్వగ్రామమైన మండలంలోని ఎల్లగలగూడెంలో ఉన్న ఆమె భౌతిక దేహాన్ని సీపీఐతో పాటు ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనువాస్‌గౌడ్, సీపీఐ నాయకులు పల్లా నర్సింహారెడ్డి, గన్న చంద్రశేఖర్, ఉజ్జయిని రత్నాకర్‌రావు, భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనువాస్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల, జనవరి 15 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని వెలిమినేడు గ్రామశివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన మాసీ స్వామి(33) తాపి మేస్త్రీగా పని చేస్తున్నాడు. సంక్రాంతి పండుగకు గుండ్రాంపల్లిలోని అత్తగారింటికి బైక్‌పై బయల్దేరాడు. వెలిమినేడు గ్రామశివారులో హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రగాయాలైన స్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతిడి భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతన్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లయ తెలిపారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

● పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రంగారెడ్డి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

రామగిరి, జనవరి 15 : ఈ నెల 25నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్లను బుధవారం నల్లగొండలోని దొడ్డికొమురయ్య భవనంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల సందర్భంగా 0ఈ నెల 25 నుంచి జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీశ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 26, 27, 28న ప్రతినిధుల సభ ఉంటుందని వెల్లడించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పాలడుగు నాగార్జున, దండెంపల్లి సత్తయ్య, సయ్యద్ హాశం, ఎండీ సలీం పాల్గొన్నారు.

పండుగ పూట విషాదం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

కొండమల్లేపల్లి, జనవరి 15 : మండల కేంద్రంలో మంగళవారం రాత్రి లారీ ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. గుడిపల్లి మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్(27) చిలకమర్రి గ్రామం పరిధిలోని విజయవర్ధన్ కాటన్ మిల్లులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. అదే మిల్లులో పనిచేసే బిహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్ సహానీతో కలిసి బైక్‌పై హైదరాబాద్ రోడ్డులో గల టీవీఎన్‌రెడ్డి కాటన్ మిల్లుకు వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి వస్తుండగా మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ మూల మలుపు వద్ద లారీ ఢీకొట్టింది. దాంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడి అక్కడే మృతి చెందారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు ప్రేమ్‌కుమార్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి..

మిర్యాలగూడ : మండలంలోని వేములపల్లి మండలం బీమారం- సూర్యాపేట రహదారిపై ఇటుకల బట్టీల సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన పోరెడ్డి వెంకటరమణరెడ్డి (48) తన అత్త అనారోగ్యంతో బాధపడుతుండగా నల్లగొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వెంకటరమణ ఆమెను పరామర్శించి తిరిగి బైక్‌పై మొల్కపట్నం వైపు వస్తుండగా సూర్యాపేట నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దాంతో అతడికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో మిర్యాగూడకు తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

మటన్ కోసం వచ్చి వెళ్తుండగా..

పెద్దవూర : బైక్ అదుపుతప్పి గుంతలో పడిపోవడంతో వ్యక్తి మృతి చెందాడు. అనుముల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పొట్టెపాక జానయ్య(42) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం సంక్రాంతి సందర్భంగా అతడి బావ(చెల్లెలి భర్త) పెద్దవూర మండలం వెల్మగూడెం గ్రామానికి చెందిన ఆడెపు రామచంద్రుయాటను కోశాడు. మటన్ తీసుకెళ్లమని జానయ్యకు ఫోన్ చేయడంతో ఉదయం తిమ్మాపురం నుంచి బైక్‌పై తన సోదరి ఇంటికి వెళ్లాడు. వారి ఇంట్లోనే భోజనం చేశాడు. సాయంత్రం మాంసం తీసుకొని స్వగ్రామానికి బయల్దేరాడు. బసిరెడ్డిపల్లి సమీపంలో బైక్ అదుపు తప్పి రోడ్డుపక్కనున్న గుంతలో పడిపోయాడు. బైక్ జానయ్యపై పడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఆ దారిలో వెళ్తున్న వ్యక్తి గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమ